ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం
వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

# <u>బులెటిన్ నెం. XXXIII/98/2022</u>

## రాష్ట్ర రైతాంగానికి
## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 14.12.2022 (బుధవారం) నుండి 18.12.2022 (ఆదివారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)
భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**
గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 25-32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12-21 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.
**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**
హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు 24 గంటలలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి ఆ తరువాత నాలుగు రోజులు పొడి వాతావరణం నమోదుకావచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 29-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-22 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో జొన్న, ప్రొద్దుతిరుగుడు, పెసర మరియు మినుము పంటలను విత్తుకోవాలి.

**వరి**

- యాసంగిలో స్వల్ప కాలిక వరి రకాలతో నారు పోసుకోవడానికి అనుకూలం.
- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు ఉదయం నారుమడి నుండి నీటిని తీసివేయాలి మరియు వెంటనే నీరు పెట్టవలెను.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.
- వరిలో నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2.0 మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.3 గ్రా. ఫ్లూబెండమైడ్ లేదా 0.5 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ లేదా 1.0 డెల్టామేత్రిన్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును మొదటి దఫాగా లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఎసిటామిప్రిడ్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఇండాక్సాకార్బ్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్లోరోపైరిఫాస్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + ప్రొఫెనోఫాస్ లేదా 0.5 మి.లీ. థయోమిథక్సిమ్ + లాంబ్డాసైహలోత్రిన్ లేదా 1.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ + ప్రొఫెనోఫాస్ లేదా 1.0 గ్రా. ఇండాక్సాకార్బ్ + ఎసిటామిప్రిడ్ మందును రెండవ దఫాగా పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3.0 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1 గ్రా. కార్బండిజిమ్ పిచికారి చేయాలి. ఉదృతి అధికంగా ఉంటే 2.0 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 0.6 గ్రా. టేబుకొనకోల్ + ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ లేదా 1 మి.లీ. క్రెసోక్సిమ్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జొన్న**

- ప్రస్తుత పరిస్థితులలో జొన్నలో పేనుబంక ఆశించే అవకాశం ఉంది. నివారణకు మిథైల్ డెమటాన్ లేదా డైమిథోయేట్ లేదా మలాథియాన్ 5 % 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

## కంది

- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- కందిలో గొడ్డుమోతు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు నివారణకు 1 గ్రా. టేబ్యుకొనజోల్ మందును కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండిజిమ్ 1 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.

## శనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో శనగ లో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. నివారణకు 1.5 గ్రా ఎసిఫెట్ లేదా 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కుసుమ

- కుసుమలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 2.0 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సేన్ లేదా 2 మి.లీ డైమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

---------------------ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231